| | |
|---|---|
| Test Paper : **II** | Test Booklet Serial No. : ____________ |
| Test Subject : **EDUCATION** | OMR Sheet No. : ____________ |
| Test Subject Code : **A-06-02** | Hall Ticket No. ☐☐☐☐☐☐☐☐☐ (Figures as per admission card) |

**Name & Signature of Invigilator**

Name : ____________________ Signature : ____________________

**Paper : II**
**Subject : EDUCATION**

Time : 1 Hour 15 Minutes Maximum Marks : 100

Number of Pages in this Booklet : 16 Number of Questions in this Booklet : **50**

## Instructions for the Candidates

1. Write your Hall Ticket Number in the space provided on the top of this page.
2. This paper consists of fifty multiple-choice type of questions.
3. At the commencement of examination, the question booklet will be given to you. In the first 5 minutes, you are requested to open the booklet and compulsorily examine it as below :
   (i) To have access to the Question Booklet, tear off the paper seal on the edge of this cover page. Do not accept a booklet without sticker-seal and do not accept an open booklet.
   (ii) **Tally the number of pages and number of questions in the booklet with the information printed on the cover page. Faulty booklets due to pages/questions missing or duplicate or not in serial order or any other discrepancy should be got replaced immediately by a correct booklet from the invigilator within the period of 5 minutes. Afterwards, neither the Question Booklet will be replaced nor any extra time will be given.**
   (iii) After this verification is over, the Test Booklet Number should be entered in the OMR Sheet and the OMR Sheet Number should be entered on this Test Booklet.
4. Each item has four alternative responses marked (A), (B), (C) and (D). You have to darken the circle as indicated below on the correct response against each item.
   **Example** : (A) (B) ● (D)
   where (C) is the correct response.
5. Your responses to the items are to be indicated in the **OMR Sheet given to you**. If you mark at any place other than in the circle in the Answer Sheet, it will not be evaluated.
6. Read instructions given inside carefully.
7. Rough Work is to be done in the end of this booklet.
8. If you write your name or put any mark on any part of the OMR Answer Sheet, except for the space allotted for the relevant entries, which may disclose your identity, you will render yourself liable to disqualification.
9. You have to return the test question booklet and OMR Answer Sheet to the invigilators at the end of the examination compulsorily and must not carry it with you outside the Examination Hall.
10. **Use only Blue/Black Ball point pen.**
11. **Use of any calculator or log table etc., is prohibited.**
12. **There is no negative marks for incorrect answers.**

## అభ్యర్థులకు సూచనలు

1. ఈ పుట పై భాగంలో ఇవ్వబడిన స్థలంలో మీ హాల్ టికెట్ నంబరు రాయండి.
2. ఈ ప్రశ్న పత్రము యాభై బహుళైచ్ఛిక ప్రశ్నలను కలిగి ఉంది.
3. పరీక్ష ప్రారంభమున ఈ ప్రశ్నాపత్రము మీకు ఇవ్వబడుతుంది. మొదటి ఐదు నిమిషములలో ఈ ప్రశ్నాపత్రమును తెరిచి కింద తెలిపిన అంశాలను తప్పనిసరిగా సరిచూసుకోండి.
   (i) ఈ ప్రశ్న పత్రమును చూడడానికి కవర్‌పేజి అంచున ఉన్న కాగితపు సీలును చించండి. స్టిక్కర్ సీలులేని మరియు ఇదివరకే తెరిచి ఉన్న ప్రశ్నాపత్రమును మీరు అంగీకరించవద్దు.
   (ii) కవరు పేజి పై ముద్రించిన సమాచారం ప్రకారం ఈ ప్రశ్నపత్రములోని పేజీల సంఖ్యను మరియు ప్రశ్నల సంఖ్యను సరిచూసుకోండి. పేజీల సంఖ్యకు సంబంధించి గానీ లేదా సూచించిన సంఖ్యలో ప్రశ్నలు లేకపోవుట లేదా నిజప్రతి కాకపోవుట లేదా ప్రశ్నలు క్రమపద్ధతిలో లేకపోవుట లేదా ఏవైనా తేడాలుండుట వంటి దోషపూరితమైన ప్రశ్న పత్రాన్ని వెంటనే మొదటి ఐదు నిమిషాల్లో పరీక్షా పర్యవేక్షకునికి తిరిగి ఇచ్చివేసి దానికి బదులుగా సరిగ్గా ఉన్న ప్రశ్నపత్రాన్ని తీసుకోండి. తదనంతరం ప్రశ్నపత్రము మార్చబడదు అదనపు సమయం ఇవ్వబడదు.
   (iii) పై విధంగా సరిచూసుకొన్న తర్వాత ప్రశ్నాపత్రం సంఖ్యను OMR పత్రము పై అదేవిధంగా OMR పత్రము సంఖ్యను ఈ ప్రశ్నాపత్రము పై నిర్దిష్టస్థలంలో రాయవలెను.
4. ప్రతి ప్రశ్నకు నాలుగు ప్రత్యామ్నాయ ప్రతిస్పందనలు (A), (B), (C) మరియు (D) లుగా ఇవ్వబడ్డాయి. ప్రతిప్రశ్నకు సరైన ప్రతిస్పందనను ఎన్నుకొని కింద తెలిపిన విధంగా OMR పత్రములో ప్రతి ప్రశ్నా సంఖ్యకు ఇవ్వబడిన నాలుగు వృత్తాల్లో సరైన ప్రతిస్పందనను సూచించే వృత్తాన్ని బాల్ పాయింట్ పెన్‌తో కింద తెలిపిన విధంగా పూరించాలి.
   ఉదాహరణ : (A) (B) ● (D)
   (C) సరైన ప్రతిస్పందన అయితే
5. ప్రశ్నలకు ప్రతిస్పందనలను ఈ ప్రశ్నపత్రముతో ఇవ్వబడిన OMR పత్రము పైన ఇవ్వబడిన వృత్తాల్లోనే పూరించి గుర్తించాలి. అలాకాక సమాధాన పత్రంపై వేరొక చోట గుర్తిస్తే మీ ప్రతిస్పందన మూల్యాంకనం చేయబడదు.
6. ప్రశ్న పత్రము లోపల ఇచ్చిన సూచనలను జాగ్రత్తగా చదవండి.
7. చిత్తుపనిని ప్రశ్నపత్రము చివర ఇచ్చిన ఖాళీస్థలములో చేయాలి.
8. OMR పత్రము పై నిర్ణీత స్థలంలో సూచించవలసిన వివరాలు తప్పించి ఇతర స్థలంలో మీ గుర్తింపును తెలిపే విధంగా మీ పేరు రాయడం గానీ లేదా ఇతర చిహ్నాలను పెట్టడం గానీ చేసినట్లయితే మీ అనర్హతకు మీరే బాధ్యులవుతారు.
9. పరీక్ష పూర్తయిన తర్వాత మీ ప్రశ్నపత్రాన్ని మరియు OMR పత్రాన్ని తప్పనిసరిగా పరీక్షపర్యవేక్షకుడికి ఇవ్వాలి. వాటిని పరీక్ష గది బయటకు తీసుకువెళ్లకూడదు.
10. నీలి/నల్ల రంగు బాల్ పాయింట్ పెన్ మాత్రమే ఉపయోగించాలి.
11. లాగరిథమ్ టేబుల్స్, క్యాలిక్యులేటర్‌లు, ఎలక్ట్రానిక్ పరికరాలు మొదలగునవి పరీక్షగదిలో ఉపయోగించడం నిషేధం.
12. తప్పు సమాధానాలకు మార్కుల తగ్గింపు లేదు.

# EDUCATION

## ఎడ్యుకేషన్

## Paper – II

## పేపర్ – II

1. Who is the first propagator of Idealism ?
   (A) Frobel
   (B) Plato
   (C) Rousseau
   (D) Yashpal

2. Method of teaching in Pragmatism
   (A) Learning by doing
   (B) Lecture method
   (C) Programmed instruction
   (D) Discussion method

3. Epistemology deals with the following
   (A) Values
   (B) Culture
   (C) Knowledge
   (D) Religion

4. Which of the following is not an aim of Naturalism ?
   (A) Belief in God
   (B) Following Nature
   (C) Self-Learning
   (D) Child Centred Education

1. భావవాదాన్ని ప్రచారంలోనికి తెచ్చిన మొదటి వ్యక్తి ఎవరు ?
   (A) ఫ్రోబెల్
   (B) ప్లాటో
   (C) రూసో
   (D) యశ్‌పాల్

2. వ్యావహారిక సత్తావాదంలోని బోధనా పద్ధతి
   (A) చేస్తూ నేర్చుకొనుట
   (B) ఉపన్యాస పద్ధతి
   (C) కార్యక్రమయుత బోధన
   (D) చర్చా పద్ధతి

3. జ్ఞాన మీమాంస క్రింది వాటిలో దేనిని గురించి అధ్యయనం చేస్తుంది
   (A) విలువలు
   (B) సంస్కృతి
   (C) జ్ఞానము
   (D) మతము

4. క్రింది వాటిలో ఏది ప్రకృతివాద లక్ష్యం కాదు
   (A) దేవుని పై నమ్మకం
   (B) ప్రకృతిని అనుసరించడం
   (C) స్వీయ అభ్యసన
   (D) శిశుకేంద్ర విద్య

**5.** The book “The Life Divine” was written by

(A) Vivekananda

(B) Tagore

(C) Gandhi

(D) Aurobindo

**6.** Sankhya philosophy was propounded by

(A) Goutama

(B) Kapila

(C) Patanjali

(D) Bruhaspathi

**7.** Negative education in Naturalism was proposed by

(A) Rousseau (B) Spencer

(C) Bacon (D) Ballard

**8.** Marxism does not believe in

(A) Education for productivity

(B) Religious education

(C) Education for equality and equity

(D) Mass education

**9.** Which of the following does not belong to Metaphysics ?

(A) Theology

(B) Cosmology

(C) Science of Soul

(D) Axiology

**5.** ''ది లైఫ్ డివైన్'' అను గ్రంథమును రాసినవారు

(A) వివేకానంద

(B) ఠాగూర్

(C) గాంధి

(D) అరవిందుడు

**6.** సాంఖ్య తత్త్వాన్ని ప్రతిపాదించినది

(A) గౌతమ

(B) కపిల

(C) పతంజలి

(D) బృహస్పతి

**7.** ప్రకృతివాద విద్యా విధానంలో వ్యతిరేక విద్యను ప్రతిపాదించిన వారు

(A) రూసో (B) స్పెన్సర్

(C) బేకన్ (D) బల్లార్డ్

**8.** మార్క్సిజమ్ కింది వాటిలో దేనిని నమ్మదు

(A) ఉత్పాదకత కొరకు విద్య

(B) మత విద్య

(C) సమానత్వం మరియు సమత కోసం విద్య

(D) జనబాహుళ్య విద్య

**9.** క్రింది వాటిలో అది భౌతిక శాస్త్రానికి చెందని విభాగం

(A) ఈశ్వర తత్త్వం

(B) ప్రకృతి తత్త్వం

(C) ఆత్మ తత్త్వం

(D) విలువల శాస్త్రం

**10.** Aim of complete living in education was propounded by

(A) F. Herbert

(B) Herbert Spencer

(C) John Dewey

(D) Plato

**11.** "Social Change in India" was written by

(A) M. N. Srinivas

(B) J. C. Agarwal

(C) B. Kuppuswamy

(D) T. Viswanathan

**12.** The most effective system of socialization is

(A) Library

(B) Play ground

(C) Church

(D) Family

**13.** Educational sociology helps

(A) to formulate educational aims

(B) to develop curriculum

(C) to establish school discipline

(D) to implement the above three

**10.** విద్యకు సంపూర్ణ జీవన ధ్యేయాన్ని ప్రతిపాదించిన వారు

(A) ఎఫ్. హెర్బర్ట్

(B) హెర్బర్ట్ స్పెన్సర్

(C) జాన్ డ్యూయీ

(D) ప్లేటో

**11.** "భారతదేశంలో సామాజిక మార్పు" అను పుస్తకాన్ని రాసినది

(A) M. N. శ్రీనివాస్

(B) J. C. అగర్వాల్

(C) B. కుప్పుస్వామి

(D) T. విశ్వనాథన్

**12.** వ్యక్తి సాంఘికీకరణలో ప్రభావవంతమైన వ్యవస్థ

(A) గ్రంథాలయము

(B) ఆట స్థలము

(C) చర్చి

(D) కుటుంబము

**13.** విద్యా విషయక సమాజ శాస్త్రము ___________ సహాయపడును

(A) విద్యా లక్ష్యాలను నిర్దేశించుటకు

(B) విద్యా ప్రణాళికను తయారు చేయుటకు

(C) పాఠశాల క్రమశిక్షణను రూపొందించుటకు

(D) పైన తెలిపిన మూడింటిని ఆచరించుటకు

14. According to Quran, education compulsory for

(A) All men

(B) All women

(C) All men and women

(D) None of the above

15. Who is regarded as the Father of Sociology ?

(A) Auguste Comte

(B) Robert Payne

(C) Ivor Morrish

(D) Mac Iver

16. What does social change mean ?

(A) Social mobility

(B) Change in education system

(C) Change in Government

(D) Social progress

17. For whom, Navodaya Schools are established ?

(A) Gifted urban

(B) Gifted rural

(C) Poor urban

(D) Poor rural

14. ఖురాన్ ప్రకారం ____________ విద్య తప్పనిసరి

(A) పురుషులందరికి

(B) స్త్రీలందరికి

(C) స్త్రీ, పురుషులందరికి

(D) పైదేదీ కాదు

15. సామాజిక శాస్త్ర పితామహుడిగా ఎవరినంటారు ?

(A) ఆగస్ట్ కోమ్టే

(B) రాబర్ట్ పేనే

(C) ఐవర్ మోరిష్

(D) మాక్ ఐవర్

16. సామాజిక మార్పు అనగానేమి ?

(A) సామాజిక గమనశీలత

(B) విద్యావిధానంలో మార్పు

(C) ప్రభుత్వంలో మార్పు

(D) సమాజాభివృద్ధి

17. నవోదయ పాఠశాలలు ఎవరికొరకు స్థాపించబడినవి ?

(A) పట్టణ ప్రతిభావంతులకు

(B) గ్రామీణ ప్రతిభావంతులకు

(C) పట్టణ పేదవారికి

(D) గ్రామీణ పేదవారికి

18. Mentor means

(A) Guide

(B) Balancer

(C) Seller

(D) Negotiator

19. Money spent on education is considered as

(A) Expenditure

(B) Expensive

(C) Investment

(D) Wastage

20. Which of the following is not one of the Four Pillars of Education ?

(A) Learning to be

(B) Learning to live peacefully

(C) Learning to work

(D) Learning to know

21. By whom was the First Psychology Laboratory established in Leipzig ?

(A) Woundt

(B) Freud

(C) Pavlov

(D) Bandura

18. ఉపదేశకుడు (Mentor) అనగా

(A) మార్గదర్శకుడు

(B) సమతుల్యపరుడు

(C) అమ్మేవాడు

(D) సంప్రదించేవాడు

19. విద్య పై వెచ్చించిన డబ్బు

(A) ఖర్చు

(B) ఖరీదైనది

(C) పెట్టుబడి

(D) వృధా

20. విద్యకు నాలుగు స్తంభాలని చెప్పబడే ఈ క్రింది వాటిలో ఏది సరైనది కాదు

(A) జీవించడానికి అభ్యసనము

(B) ప్రశాంతంగా జీవించడానికి అభ్యసనము

(C) పనిచేయడానికి అభ్యసనము

(D) తెలుసుకోవడానికి అభ్యసనము

21. లిప్‌జిగ్‌లో మొదటి మనోవిజ్ఞాన శాస్త్ర ప్రయోగశాల స్థాపించినవారు

(A) ఊంట్

(B) ఫ్రాయిడ్

(C) పావ్‌లావ్

(D) బండూర

**22.** TAT (Thematic Apperception Test) was developed by

(A) Thorndike

(B) Murry

(C) Weschler

(D) Binet

**23.** It does not belong to Learning Disabilities

(A) Dyslexia

(B) Dilemma

(C) Disgraphia

(D) Discalculia

**24.** The production of a novel response that appropriately solves a given problem is

(A) Convergent Thinking

(B) Divergent Thinking

(C) Creativity

(D) Productive Thinking

(A) Galton

(B) Spearman

(C) Ebbinghaus

(D) Binet

**22.** TAT పరీక్షను అభివృద్ధి చేసినది

(A) థార్న్‌డైక్

(B) ముర్రె

(C) వెష్లర్

(D) బీనె

**23.** ఇది అభ్యసనా అశక్తతకు చెందినది కాదు

(A) డిస్‌లెక్సియా

(B) సందిగ్ధత

(C) డిస్‌గ్రాఫియా

(D) డిస్‌క్యాలికులియా

**24.** ఇవ్వబడిన సమస్యను పరిష్కరించుటలో ఉపయోగపడే నూతన ప్రతిస్పందన

(A) సమైక్య ఆలోచన

(B) విభిన్న ఆలోచన

(C) సృజనాత్మకత

(D) ఉత్పాదక ఆలోచన

**25.** విస్మృతి పై పరిశోధన చేసినవారు

(A) గాల్టన్

(B) స్పియర్‌మాన్

(C) ఎబ్బింగ్‌హాస్

(D) బీనె

**26.** Which of the following learning theory has more emphasis on concept of 'Reinforcement' ?

(A) Trial and Error

(B) Insightful Learning

(C) Classical Conditioning

(D) Operant Conditioning

**27.** Case study method was developed by

(A) David

(B) R. B. Cattle

(C) Allport

(D) Eysenck

**28.** The concept of 'configuration' was proposed by

(A) Behaviourists

(B) Gestaltists

(C) A and B both

(D) None of these

**29.** To test the intelligence of illiterates we use

(A) Group tests of personality

(B) Verbal tests

(C) Non-verbal tests

(D) Language tests

**26.** 'పునర్బలనము' అను భావనకు ప్రాముఖ్యతనిచ్చిన అభ్యసనా సిద్ధాంతము

(A) యత్నదోష సిద్ధాంతము

(B) అంతః పరిశీలనా అభ్యసనా సిద్ధాంతము

(C) సాంప్రదాయిక నిబంధనా సిద్ధాంతము

(D) కార్యసాధక నిబంధనా సిద్ధాంతము

**27.** వ్యక్తి అధ్యయన పద్ధతిని అభివృద్ధి చేసినది

(A) డేవిడ్

(B) R. B.క్యాటిల్

(C) ఆల్‌పోర్ట్

(D) ఐసెంక్

**28.** భాగాలకన్నా మొత్తమే ప్రధానం అన్నవారు

(A) ప్రవర్తనా వాదులు

(B) గెస్టాల్ట్‌వాదులు

(C) A మరియు B

(D) పైవాటిలో ఏదీకాదు

**29.** నిరక్షరాస్యుల ప్రజ్ఞను మాపనం చేయడానికి మనం ఉపయోగించేవి

(A) మూర్తిమత్వ సమూహ పరీక్షలు

(B) శాబ్దిక పరీక్షలు

(C) అశాబ్దిక పరీక్షలు

(D) భాషా పరీక్షలు

**30.** Achievement Motivation is measured by

(A) Stanford Binet Scale of Intelligence

(B) Weschelar Scale

(C) Thematic Apperception Test

(D) No test is available

**31.** Thinking is

(A) Learning process

(B) Physical process

(C) Developmental process

(D) Mental process

**32.** In the selection of teachers, greater importance should be given to

(A) Personality

(B) Educational Qualifications

(C) Teaching Aptitude

(D) Character

**33.** Who is the father of Psycho-analysis ?

(A) Carl Jung

(B) Sigmund Freud

(C) B. F. Skinner

(D) Thurstone

**30.** సాధనా ప్రేరణను (Achievement Motivation) కొలుచుటకు ఉపయోగించేది

(A) స్టాన్‌ఫోర్డ్ బీనె ప్రజ్ఞా పరీక్ష

(B) వెష్లర్ మాపని

(C) TAT పరీక్ష

(D) ఏ మాపనీ అందుబాటులో లేదు

**31.** ఆలోచన అనేది

(A) అభ్యసన ప్రక్రియ

(B) భౌతిక ప్రక్రియ

(C) వికాస ప్రక్రియ

(D) మానసిక ప్రక్రియ

**32.** ఉపాధ్యాయుల నియామకంలో ప్రాధాన్యత ఇవ్వాల్సిన అంశము

(A) మూర్తిమత్వము

(B) విద్యార్హతలు

(C) బోధనా సామర్థ్యము

(D) శీలము

**33.** మనోవిశ్లేషణ సిద్ధాంతానికి తండ్రిలాంటివాడు

(A) కార్ల్ జంగ్

(B) సిగ్మండ్ ఫ్రాయిడ్

(C) బి. ఎఫ్. స్కిన్నర్

(D) థర్‌స్టన్

**34.** The causes of individual differences are always

(A) Heredity

(B) Social and Economic

(C) Emotional and Personal

(D) Environmental and Hereditary

**35.** The "Group Factor Theory" of intelligence was originally proposed by

(A) Spearman

(B) Thurstone

(C) Terman

(D) Skinner

**36.** Projective Techniques are used to assess

(A) Intelligence

(B) Creativity

(C) Personality

(D) Learning

**37.** The process of change of behaviour on the basis of experience is called

(A) Learning

(B) Reinforcement

(C) Personality

(D) Stimulus

**34.** వైయక్తిక విభేదాలకి క్రింది వాటిలో ఏ కారణాలుండును

(A) అనువంశికత

(B) ఆర్థిక సామాజిక కారణాలు

(C) వ్యక్తిగత మరియు భావోద్వేగము

(D) పరిసరాలు మరియు అనువంశికత

**35.** ప్రజ్ఞలో 'సమూహ కారక' సిద్ధాంతాన్ని ప్రతిపాదించినవారు

(A) స్పియర్‌మాన్

(B) థర్‌స్టన్

(C) టెర్మన్

(D) స్కిన్నర్

**36.** ప్రక్షేపక పరీక్షలను క్రింది వాటిలో దేనిని మాపనం చేయుటకు ఉపయోగింతురు ?

(A) ప్రజ్ఞ

(B) సృజనాత్మకత

(C) మూర్తిమత్వము

(D) అభ్యసనము

**37.** అనుభవం ఆధారంగా ప్రవర్తనలో వచ్చే మార్పును ____________ అంటారు

(A) అభ్యసనము

(B) పునర్బలనము

(C) మూర్తిమత్వము

(D) ఉద్దీపన

38. When a person is not able to choose between two goals, he has

(A) Forgetting (B) Fatigue

(C) Anger (D) Conflict

39. A formal systematic and intensive academic activity carried out scientifically to solve a problem or discover new fund of knowledge is called

(A) Problem solving

(B) Research

(C) Discovery

(D) Scientific approach

40. Identify the characteristic of a good research problem

(A) Finding out relationship between two or more variables

(B) Defines a concept

(C) Compares variables

(D) Leads to argument

41. Hypothesis in research means

(A) Carry clear implications for testing the stated relations

(B) Carry arguments to solve the problem

(C) Carry solutions for problems

(D) Carry problem statements

38. ఒక వ్యక్తి రెండు లక్ష్యాల్లో ఒక దానిని ఎంపిక చేసుకోవడంలో పడేదానిని __________ అంటారు

(A) మరపు (B) కుంఠనము

(C) ఆగ్రహము (D) సంఘర్షణ

39. శాస్త్రీయ పద్ధతిలో నియతంగా వ్యవస్థాగతంగా మరియు కేంద్రీకృతంగా ఒక విద్యాత్మక కృత్యాన్ని కొనసాగించి ఒక సమస్యను పరిష్కరించడాన్ని లేదా క్రొత్త జ్ఞానాన్ని ఆవిష్కరించడాన్ని ఏమంటారు ?

(A) సమస్యా పరిష్కారము

(B) పరిశోధన

(C) ఆవిష్కరణ

(D) శాస్త్రీయ ఉపగమము

40. యోగ్యమైన పరిశోధనా సమస్య లక్షణాన్ని గుర్తించండి

(A) రెండు లేదా మూడు చరరాశుల మధ్య సంబంధాన్ని కనుక్కోవడం

(B) ఒక భావనను నిర్వచించడం

(C) చర రాశులను పోల్చడం

(D) వాదనకు దారితీయడం

41. పరిశోధనలో పరికల్పన (Hypothesis) అనగా

(A) పేర్కొన్న సంబంధాలను పరీక్షించడానికి స్పష్టమైన అంతర్భావాలను నిర్వహించడం

(B) సమస్యను పరిష్కరించడానికి వాదనలు కొనసాగించడం

(C) సమస్యలకు పరిష్కారాలను వెదకడం

(D) సమస్యా వ్యాఖ్యానాలను నిర్వహించడం

**42.** In laboratory experiments, the more precise experimental procedure is

(A) the more the error variance

(B) the less the strength of the variable

(C) the more the strength of the variable

(D) the less the error variance

**43.** Detect the primary source from the sources given

(A) Research surveys containing abstracts

(B) Publications describing others work

(C) Publications containing authors own work

(D) Publications containing others experiences

**44.** Systematic sampling refers to the pattern where

(A) Every $n^{th}$ individual in the population list is selected

(B) Groups rather than individuals are selected

(C) Each member of the population does not have an equal chance of being selected

(D) The researcher selects sample based on the specific purpose of research

**42.** ప్రయోగశాల ప్రయోగాల్లో చాలా సంక్షిప్తమైన ప్రయోగ పద్ధతి

(A) దోషభేదము ఎక్కువగా ఉండడం

(B) చరరాశి బలహీనంగా ఉండడం

(C) చరరాశి బలంగా ఉండడం

(D) దోషభేదము తక్కువగా ఉండడం

**43.** క్రింద ఇవ్వబడిన వాటిలో ప్రాథమిక వనరును కనుక్కోండి

(A) సంగ్రహాలను (abstracts) కలిగి ఉన్న పరిశోధనా సర్వేలు

(B) ఇతరుల పరిశోధనను వివరించే ప్రచురణలు

(C) రచయిత వ్యక్తిగత పరిశోధన కలిగి ఉన్న ప్రచురణలు

(D) ఇతరుల అనుభవాలను కలిగి ఉన్న ప్రచురణలు

**44.** క్రమబద్ధమైన ప్రతిచయనం (sampling) యొక్క నమూనా ఇలా ఉంటుంది

(A) జనాభాలోని ప్రతివ్యక్తి ఎంపికకాబడే అవకాశం ఉండడం

(B) వ్యక్తులకంటే సమూహాలను ఎంపిక చేయడం

(C) జనాభాలోని ప్రతి సభ్యుడు ఎంపికకాబడే అవకాశం లేకపోవడం

(D) పరిశోధకుడు తన పరిశోధన యొక్క నిర్దిష్ట ఉద్దేశ్యం ఆధారంగా ప్రతిచయనాన్ని ఎంపిక చేసుకోవడం

45. An approach which often leads to the knowledge for knowledge sake is the approach of

(A) Applied research

(B) Action research

(C) Fundamental research

(D) Analytical research

46. In a situation where two population 'means' the difference is actually zero, but, sample 'means' show difference to be significant. In this case the researcher has committed

(A) Type I error

(B) Type II error

(C) Type I and II errors

(D) Neither Type I nor Type II error

(A) Intervening variable

(B) Independent variable

(C) Dependent variable

(D) Extraneous variable

45. జ్ఞానం జ్ఞానం కోసమే అనే ఉపగమం (approach)

(A) అనుప్రయుక్త పరిశోధన

(B) చర్యాత్మక పరిశోధన

(C) మౌలిక పరిశోధన

(D) విశ్లేషణాత్మక పరిశోధన

46. ఒక పరిశోధనా సందర్భంలో రెండు జనాభాల అంకమధ్యమాల మధ్య భేదం శూన్యమై ప్రతిచయనాల (samples) అంకమధ్యమాల మధ్య భేదం ఉపేక్షించతగనిదిగా ఉంటే ఆ పరిశోధకుడు కింది వాటిలో ఏ దోషాన్ని చేసాడు

(A) మొదటి రకం (Type I) దోషం

(B) రెండవ రకం (Type II) దోషం

(C) మొదటి రకం మరియు రెండవ రకం దోషాలు రెండూ

(D) మొదటి రకం మరియు రెండవ రకం దోషాలు రెండూ కాదు

47. ఒక పరిశోధనా అధ్యయనంలో పాఠశాల ఉపాధ్యాయుల బోధనా పద్ధతులపై మానసిక ఒత్తిడి ప్రభావం అధ్యయనం చేయబడింది. ఈ అధ్యయనంలోని మానసిక ఒత్తిడి అనేది

(A) మధ్యలో జోక్యం చేసుకొనే చరరాశి

(B) స్వతంత్ర చరరాశి

(C) పరతంత్ర చరరాశి

(D) బాహ్య చరరాశి

**48.** The Chi-square test is the non-parametric technique most commonly used to analyze

(A) Categorical data

(B) Quantitative data

(C) Qualitative data

(D) Descriptive data

**49.** Mostly generalizability is less in

(A) Historical research

(B) Experimental research

(C) Survey research

(D) Case study

**50.** As a researcher you have to obtain the views of very large number of teachers to eradicate corruption from the society. Which tool of the following will be suitable ?

(A) Interview

(B) Observation Schedule

(C) Questionnaire

(D) Attitude Scale

**48.** Chi-square నికష ఒక అపరామితీయ (Non-parametric) సాంఖ్యక పద్ధతి దీనిని సర్వసాధారణంగా కింది వాటిలో దేనిని విశ్లేషించడానికి ఉపయోగిస్తారు ?

(A) వర్గీకృత దత్తాంశం

(B) పరిమాణాత్మక దత్తాంశం

(C) గుణాత్మాక దత్తాంశం

(D) వివరణాత్మక దత్తాంశం

**49.** సాధారణీకరణత్వం క్రింది వాటిలో దేనిలో తక్కువగా ఉంటుంది

(A) చారిత్రక పరిశోధన

(B) ప్రయోగాత్మక పరిశోధన

(C) సర్వే పరిశోధన

(D) వ్యక్తి అధ్యయనం

**50.** ఒక పరిశోధకుడిగా సమాజంలో అవినీతిని నిర్మూలించడానికి చాలా ఎక్కువ సంఖ్యలో ఉపాధ్యాయుల అభిప్రాయాలను మీరు సేకరించవలసి ఉంటుంది. అందుకై కింది వాటిలో ఏ ఉపకరణం సరైనది

(A) ఇంటర్వ్యూ

(B) పరిశీలనా పట్టిక

(C) ప్రశ్నావళి

(D) వైఖరి మాపని

**Space for Rough Work**